క్లుప్తంగా

రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి: జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం శింగర కొండ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖ మండప నిర్మాణానికి దాతలు చేయూత అందిస్తున్నారు. శనివారం పొదిలి మండలం తంబళ్లపల్లె గ్రామానికి చెందిన తెల్లమేఖల శ్రీనివాసులు సతీమణి శివకుమారి రూ.1 లక్ష విరాళం దేవస్థాన అధికారులకు అందజేశారు.

మూడోరోజు నామినేషన్లు నిల్

చీరాల టౌన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణలో మూడో రోజు శనివారం ఒక నామినేషన్ కూడా దాఖలు చేయలేదని నియోజకవర్గ ఆర్వో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు నామినేషన్లు వచ్చాయని ఆర్వో తెలిపారు.

నేడు నామినేషన్ల స్వీకరణ లేదు..

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఆదివారం సెలవుదినం కావడంతో నామినేషన్ల స్వీకరణ లేదని, స్వతంత్రులు, రాజకీయ పార్టీల అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆర్వో తెలిపారు.

పర్చూరు (చినగంజాం): శనివారం మూడవ రోజు పర్చూరు అసెంబ్లీకి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఆర్ఓ జీ రవీందర్ తెలిపారు.

లైంగికదాడి ఘటనపై డీఎస్పీ విచారణ

బల్లికురవ: ఆటో డ్రైవర్ మైనర్‌ను మాయమాటలు చెప్పి తీసుకువెళ్లి లైంగికదాడి చేసిన ఘటనపై శనివారం సాయంత్రం బాపట్ల డీఎస్పీ మురళీ కృష్ణ విచారణ చేపట్టారు. మండలంలోని కూకట్లపల్లి ఎస్సీ కాలనికి చెందిన జొన్నలగడ్డ అవినాష్ అదేకాలనికి చెందిన మైనర్‌ను తీసుకెళ్లి లైంగికదాడి చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై సీ. బాలకృష్ణ కేసునమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీతో పాటు సంతమాగులూరు సీఐ నరసింహారావు, ఏఎస్సై ఎస్సీ కాలనీలో విచారణ చేట్టారు.

200 మద్యం బాటిళ్లు స్వాధీనం



చీరాల: పట్టణంలో అక్రమంగా ద్విచక్ర వాహనంపై 200 క్వార్టర్ మద్యం సీసాలను తరలిస్తున్న ఇద్దరిని శనివారం రాత్రి ఒన్‌టౌన్ సీఐ శేషగిరిరావు అదుపులోకి తీసుకున్నారు. అలాగే మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తాం

- వైఎస్సార్ సీపీలోకి 80 కుటుంబాల చేరిక
- ఖాళీ అవుతోన్న తెలుగుదేశం పార్టీ
- రోజురోజుకూ అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్‌కు పెరుగుతున్న మద్దతు



వాడరేవు నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు తమ పూర్తి మద్దతు ఇస్తున్నాం.. చీరాల్లో వెంకటేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని వాడరేవు పంచాయతీ పాకల గ్రామంలోని పెద్దబరబ తెలుగుదేశం పార్టీ నుంచి 50 కుటుంబాలు, మున్సిపాలిటీలోని 31 వార్డుకు చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్నలను పొందారన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా భృతిని కల్పించారన్నారు. మత్స్యకారులకు అండగా నిలిచిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందరికి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ జెండాను చీరాలలో ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ,నూకరాజు, శ్రీను, ఏడుకొండలు, గోపి, షాలెంరాజ్, అనూక్, కృపారావు, తిరుమల, సాయి, దేవుడు తదితరులు పాల్గొన్నారు. అలానే 31వార్డుకు చెందిన బండారు మోషే, అవినాష్, ముకేష్, జాన్‌వెస్లీ, సుమంత్ ఉన్నారు.

ఎల్ఈడీ ప్రచారంతో కొత్త ఒరవడి..

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ దూసుకెళ్తున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ జోరును పెంచి సీఎంగా జగనన్నను, చీరాల ఎమ్మెల్యే కరణం వెంకటేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నారు. ప్రచారంలో నూతన ఒరవడి సృష్టించి ఎల్ఈడీ స్క్రీన్లతో ప్రచారాన్ని నియోజకవర్గంలో ప్రారంభించారు. చీరాల మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులో పీర్ల చావిడి దగ్గర ముస్లింలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి వెంకటేష్ హాజరై పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మహిళ అధ్యక్షురాలు గోలి స్వాతి రవి, గోలి శ్రీనివాసరావు, షేక్ కరీం మేస్త్రి రషీద్ భాష, సయ్యద్ మీరా వలీ, షేక్ గఫూర్ షేక్ బుడే, షేక్ అఫ్జల్, నసురుల్లా, షాకీర్, ఖాదర్బాషా, సత్తార్, సందాని, ఆకురాతి గురు తదితరులు పాల్గొన్నారు.

ఏకాంత సేవలో పాల్గొన్న కరణం వెంకటేష్ దంపతులు..

కొత్తపేటలోని శ్రీనివాసకాలనీలోని విజయగణపతి మందిరంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణమహోత్సవంలో భాగంగా శనివారం స్వామి వారికి ఏకాంత సేవను నిర్వహించారు. ఏకాంత సేవకు కరణం వెంకటేష్, గీత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, కొత్తమాసు పూర్ణ, రమణమూర్తి, హరీష్ తదితరులు ఉన్నారు.

ప్రతి గడపలో సంతోషాల హరివిల్లు

- రోజూ ప్రతి గడపను తొక్కుతున్న కరణం కుటుంబ సభ్యులు



ఫ్యాన్‌గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని మహిళలను అభ్యర్థిస్తున్న కరణం గీత, గోరంట్ల సుధారాణి

చీరాల టౌన్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడపలో సంతోషాల హరివిల్లు కనబడుతోందని చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి గీత, సోదరి గోరంట్ల సుధారాణి పేర్కొన్నారు. కరణం కుటుంబంలోని మహిళలు వైఎస్సార్ సీపీ తరపున ఉవ్వెత్తున ప్రచారాన్ని ప్రతి రోజూ నిర్వహిస్తున్నారు. శనివారం కిలో మీటర్ల మేరకు ఇల్లిల్లు తిరుగుతూ ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. కొత్తపేటలోని పలు కాలనీల్లో తన భర్త కరణం వెంకటేష్ గెలుపుకోసం కరణం గీత, తన తమ్ముడు విజయాన్ని కాంక్షిస్తూ సోదరి గోరంట్ల సుధారాణి జోరుగా ప్రచారాలు చేస్తున్నారు. ప్రజలతో మమేకమవుతు ప్రచారాన్ని చేస్తున్నారు. కాలనీల్లోని అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లతో పాటుగా ప్రతీ వ్యాపార దుకాణాన్ని సైతం సందర్శించి వైఎస్సార్ సీపీని ఆదరించి కరణం వెంకటేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా వారు కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ గత ఐదేళ్లలో రాష్ట్రంతో పాటుగా చీరాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైసన్‌బాబు, క్లస్టర్ 2 మహిళా విభాగం అధ్యక్షురాలు గోలి స్వాతి, గోలి రవి, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, కోప్షన్ సభ్యులు కోడూరి నాగజ్యోతి, షేక్ ఫాతిమా, షేక్ కబీర్, గుంటూరు మాధవరావు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.వైష్ణవి, ఎం.బ్రహ్మయ్య, శర్మ, శరత్, వాసిమళ్ల బ్రదర్స్, చీరాల రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు ఎస్.వెంకటేశ్వరమ్మ, జూబ్లి, తులసీరామ్, అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అబద్ధం.. వైఎస్సార్ సీపీ నిజం



పానెం హనిమిరెడ్డితో పార్టీలో చేరిన అభ్యుదయ కాలనీవాసులు

- పార్టీలోకి ఆహ్వానించిన అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్/అద్దంకి: వైఎస్సార్ సీపీ అంటేనే నిజం చెప్పే పార్టీ అని.. తెలుగుదేశం అంటేనే అబద్ధాలకు బ్రాండ్ అని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో పలువురు టీడీపీ నాయకులు ఆపార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతున్నామని టీడీపీ నాయకులకు ముందే అవగతమైందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. అద్దంకి పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బీసీ నాయకుడు



14వ వార్డులో టీడీపీ నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న చిన హనిమిరెడ్డి

జాగర్లమూడి శ్రీనివాసరావు (కోకిలా శ్రీను) శనివారం టీడీపీ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేరారు. శ్రీనివాసరావుకు హనిమిరెడ్డి వైఎస్సార్ సీపీ కుండవా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ , స్థానిక పార్టీ నేతలు ఉన్నారు. అభ్యుదయ నగర్‌లోని నాలుగో లైన్‌కు చెందిన 15 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీకి బైబై చెప్పారు. వైఎస్సార్ సీపీ పాలన నచ్చడంతో పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



పెదగంజాం టీడీపీ నాయకులతో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

చినగంజాం: మండలంలోని పెదగంజాం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు సుమారు 21 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. మండల పార్టీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ చీరాల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెదగంజాంకు చెందిన టీడీపీ నాయకులు సీహెచ్ సాయిబాబు, జాన్స, యాకోబు, జక్రయ్య, బంగారం వెంకట్రావు, నరేష్, ఆవుల సుబ్బారావు తదితరులున్నారు.

బాలాజీ గెలుపు అభివృద్ధికి మలుపు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీ సోదరి లక్ష్మి, నాయకులు

- ప్రచారం నిర్వహించిన అసెంబ్లీ అభ్యర్థి సోదరి యడం లక్ష్మి

మార్టూరు: వైఎస్సార్ సీపీ పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి పేర్కొన్నారు. శనివారం రాత్రి మండల నాయకులతో కలిసి మార్టూరు కిషోర్ కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కుల, మత, పార్టీ అవినీతి రహితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందించడం సీఎం జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వంలో సాధ్యపడిందన్నారు. పథకాలు మొత్తం మహిళకే అందించిన నేపథ్యంలో ప్రభుత్వ పథకాలను పొందిన ప్రతి మహిళ మరో ఐదేళ్ల పాటు ఆ పథకాలు కొనసాగాలంటే యడం బాలాజీ, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అన్నారు. స్థానిక విఘ్నేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన లక్ష్మి కిషోర్ కాలనీలో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతిబాయి, సర్పంచ్ భుక్యా సునీతాబాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, కిషోర్ కాలనీ ఎంపీటీసీ అట్లూరి కళ్యాణి, వార్డు సభ్యుడు మల్లా చిన వెంకటేశ్వర్లు, మల్లా శ్రీనివాసరావు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, మాజీ జెడ్పీటీసీ బండి రామయ్య, అట్లూరి సుకుందరావు, గడ్డం మస్తాన్‌వలి, షేక్ రషీద్, సులేమాన్, అడకా గంగయ్య, చిమ్మిరిబండ శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

యడం బాలాజీకి వలంటీర్ల మద్దతు

- మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామాలు



రాజీనామా చేసిన అనంతరం యడం బాలాజీని కలిసిన చింతపల్లిపాడు వలంటీర్లు

కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: ప్రతిపక్షనేత చంద్రబాబు, జనసేన వ్యవస్థాపకుడు పవన్‌కల్యాణ్ గ్రామ వలంటీర్ల పట్ల అనుచిత వాఖ్యలు చేయటంతో పాటు ఎన్నికల కమిషన్ ద్వారా వలంటీర్ల సేవలను నిలిపివేయటంతో మనస్థాపానికి గురైన వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. యద్దనపూడి మండలంలోని యనమదల, చింతపల్లిపాడు సచివాలయాల పరిధిలోని 23 మంది వలంటీర్లు తమ రాజీనామాలను సమర్పించిన అనంతరం శనివారం పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీని కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయి పృథ్వీరాజ్, సచివాలయ కన్వీనర్ మార్తెళ్ల శ్రీధర్, సీనియర్ నాయకుడు జంపాని కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

■ యద్దనపూడిలో నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు ఆధ్వర్యంలో సచివాలయంలోని 17 మంది వలంటీర్లు ఎంపీడీవో శివసుబ్రమణ్యంకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఇక నుంచి వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

■ మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన 35 మంది గ్రామ సచివాలయ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను స్థానిక ఎంపీడీవో బీ బాబూరావుకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో యడం బాలాజీ గెలుపు కోసం ప్రత్యేకంగా పనిచేస్తానన్నారు.

■ మార్టూరు, రాజుపాలెం గ్రామాలకు చెందిన 12 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజుపాలెం గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు స్థానిక నాయకులు వేల్పుల పోలురాజు అనంగి సత్యనారాయణ తిరుపతి వెంకట విష్ణు, కొమ్మెరా శ్రీను తదితర నాయకులు రాజీనామా పత్రాలను ఎంపీడీవో జి నితిన్‌కు అందజేశారు. మార్టూరు అంబేడ్కర్ కాలనీ చెందిన ఆరుగురు వలంటీర్లు మండల జేసీఎస్ కన్వీనర్ గర్నెపూడి రవిచంద్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు తమ రాజీనామా పత్రాలు అందజేశారు

పర్చూరు (చినగంజాం): మండలంలోని కొల్లావారిపాలెం, పెద్దివారిపాలెం గ్రామాలకు చెందిన ఏడుగురు వలంటీర్‌లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పర్చూరు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు. అనంతరం చీరాల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని మర్యాద పూర్వకంగా కలిశారు.



యద్దనపూడిలో రాజీనామా చేసిన వలంటీర్లు



అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని కలిసిన రాజుపాలెం వలంటీర్లు



కారంచేడులో ఎంపీడీవో బాబూరావుకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

మత్స్యకారులంతా జగనన్న వెంటే



మాట్లాడుతున్న మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి

చినగంజాం: మత్స్యకారులంతా ఏకమై జగన్ మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని పెదగంజాం పంచాయతీ పల్లెపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మత్స్యకారులకు వైఎస్సార్ సీపీ హయాంలో మేలు జరిగిందని, జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా జరిగిన మేలు మరిచిపోకుండా ఆయనకు రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కాపులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

చీరాల అర్బన్: కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పాటించాలని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వీవీ రామకృష్ణ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలల్లో భాగంగా చివరి రోజున శనివారం కొత్తపేటలోని కెఎస్ఆర్ హ్యాండ్ లూమ్స్‌లోని కర్మాగారంలో భద్రతా ప్రమాణాలు, అగ్ని నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కర్మాగారాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. కర్మాగారాలలో పనిచేసే ప్రదేశాలలో కనీసం రెండు ఫైర్ ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కెఎస్ఆర్ హ్యాండ్‌లూమ్స్ ఎండీ శ్రీనివాసరావు, రవీంద్రబాబు స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన బోధన

బల్లికురవ: రెండు దశాబ్దాలుగా జిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ విద్యార్థులు, తల్లిదండ్రులకు విన్నవించారు. శనివారం చెన్నుపల్లి, కొండాయపాలెం, బల్లికురవ గ్రామాల్లో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థులను క్యాంపెయిన్‌లో భాగంగా అధ్యాపకులతో ఇంటింటికి వెళ్లి కలిశారు. అనుభవనీయులైన అధ్యాపకులు, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతులతో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు ప్రిన్సిపల్ సాధించారు. అతి తక్కువ ఫీజు, ఉచిత పాఠ్యపుస్తకాలతో సీఈసీ, ఎంపీసీ, బైపీసీ గూపుల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో విద్యబోధన చేస్తున్నామని అడ్మిషన్లతో జూన్ 1 నుంచి తరగతులు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ వివరించారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

పార్టీ విజయానికి సమష్టి కృషి చేస్తాం



భద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ వలంటీర్లు



నరసింహారెడ్డికి సంఘీభావం తెలియజేస్తున్న నాయకులు



శ్రీనివాసరెడ్డిని కలిసి సంఘీభావం తెలుపుతున్న వలంటీర్లు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని రెండు గ్రామాలకు చెందిన 20 మంది వలంటీర్లు శనివారం తమ పదవులకు రాజీనామా చేశారు. మండలంలోని పమిడిపాడు గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసిన తరువాత వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డిని మార్యదపూర్వకంగా కలిశారు. వారితోపాటు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేసరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బుట్టి రక్షణ పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రమైన కొరిశపాడు గ్రామానికి చెందిన 13 మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి అద్దంకి మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డిని కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

వెంపరాలలో 10 మంది వలంటీర్లు..

అద్దంకి రూరల్: మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన 10 మంది వలంటీర్లు ఉద్యోగానికి రాజీనామాచేసి వైఎస్సార్‌సీపీ నాయకుడు పానెం శ్రీనివాసరెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ విజయానికి కృషిచేస్తామని వారు చెప్పారు.

ప్రచార హోరు.. జనం హుషారు



నెహ్రూ కూరగాయల మార్కెట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్



కామధేను క్లాత్ మర్చంట్‌లో వస్త్ర వ్యాపారులను ఓటు అభ్యర్థిస్తున్న కరణం వెంకటేష్